
# జీవనరాగం

అలపర్తి రామకృష్ణ



సుమనతో చెప్పకుండా ఆఫీసుకు వొచ్చేసేడు కార్తీక్.

అతని మనస్సంతా చికాకుగా వుండిపోయింది.

ఉదయం నిద్ర లేవగానే టూత్‌బ్రష్, పేస్టు పట్టుకు రమ్మని సుమనని అడిగేడు. అతని మాటలు పట్టించుకోకుండా కాఫీ కలిపే ప్రయత్నంలో వుండిపోయిందామె. ఆ చిన్ని విషయానికే కోపం వొచ్చేసింది కార్తీక్‌కు. రుస రుసలాడుతూ ఆఫీసుకు వొచ్చేసేడు.

ఆఫీసుకు రాగానే వో దుర్వార్త చెవిలో పడింది.

భరణి భార్య పల్లవి ఆత్మహత్య చేసుకుందట.

ఆఫీసు వాళ్ళంతా ఆఫీసు వ్యాన్‌లో భరణి యింటికి బయల్దేరేరు.

పల్లవి అందంగా వుండదు. కట్నంకు ఆశపడి ఆమె మెడలో ఉరి త్రాడు కట్టాడు భరణి.

డబ్బు కట్టలు చూసుకుని పల్లవి అందంగా లేకపోయినా రాజీపడదామనుకున్నాడు భరణి. అతని మనస్సు పూర్తిగా ఎదురు తిరిగింది. కుష్టువ్యాధి సోకిన మనస్సును శుభ్రపర్చుకో లేకపోయేడు. శరీరానికి వొచ్చిన కుష్టువ్యాధి ప్రమాదకరమైనదేం కాదు. ఆరు నెలలు మందులు వాడితే తగ్గిపోతుంది. మనస్సుకు పట్టిన కుష్టువ్యాధి మహాభయంకరమైనది.

కుళ్ళు ఆలోచనలతో సతమతమయ్యే వారికి ఆ వ్యాధి తప్పకుండా వొస్తుంది. పైకి బంగారంలో కన్పించినా చాలా ప్రమాదకరమైన వాళ్ళు మనస్సుకు కుష్టువ్యాధి పట్టించుకున్న మనుష్యులు. శరీరకంగా కుష్టువ్యాధి వొచ్చిన వాళ్ళని మనలో కలుపుకున్నా ఆ వ్యాధి మనకు సోకదు గాని, మానసికంగా కుష్టువ్యాధి వున్న వాళ్ళతో మెసిలితే ఆ లక్షణాలు పక్కవాళ్ళకు కూడా సోకుతాయి.

భరణి అంత దుర్మార్గుడా?

భార్య ఆత్మహత్య చేసుకునే పరిస్థితి

కల్పించిన వాడు మంచివాడెలా అవుతాడు?

భరణి యింటి ముందు జనం మూగేరు.

నల్లగా కాలిపోయి మసిబొగ్గులా మారింది పల్లవి శవం.

"అన్నయ్యా! టీ తీసుకోండి!" అంటూ టీ కప్పుతో సహా వొచ్చి తనను పలుకరించే పల్లవిని ఆ స్థితిలో చూసేసరికి కార్తీక్ కళ్ళల్లో నీళ్ళు తిరిగేయి. భార్యాభర్తల మధ్య మనస్పర్థలు కార్తీక్‌కు తెలుసు.

నాలుగైదేళ్ళు పోతే వాళ్ళే సర్దుకుపోతారులే ననుకున్నాడు గాని పల్లవి ఆత్మహత్యకి పాల్పడుతుందనుకోలేదు కార్తీక్.

ఆ అమాయకురాలు చనిపోవడానికి ముమ్మాటికి కారణం భరణి ప్రవర్తనేనని నిర్ణయానికి వొచ్చేసేడు కార్తీక్. మిత్రులందరూ మంచివాళ్ళు వుండరని, చెడ్డవాళ్ళు కూడా వుంటారని, ఆ చెడ్డవారి ప్రభావం తన మీద పడకుండా చూసుకోవాలనుకున్నాడతను.

అప్పుడే సుమన గుర్తుకు వొచ్చింది.

ఆఫీసుకు వొచ్చే ముందు సుమనతో చెప్పకుండా, అన్నం తినకుండా వొచ్చెయ్యడం గుర్తుకు వొచ్చింది.

శ్మశానానికి పల్లవిని తీసుకువెళ్ళే వరకు వుండి యింటికి తిరిగి వొచ్చేశాడు కార్తీక్.

# జీవన రాగం

★ ★ ★ ★

"ఉదయం నేను స్నానం చేస్తుంటే చెప్పా పెట్టకుండా భోజనం చేయకుండా వెళ్ళారెందుకు?"

ఇంటికి రాగానే కార్తీక్‌ను అడిగింది సుమన.

ఆమెతో మాట్లాడకుండా బట్టలు మార్చుకుని మంచం మీద బోర్లా పడుకున్నాడు.

"భోజనంచేశారా? వడ్డించమంటారా?"

"నువ్వు భోజనం చేశావా?" ఆమె వైపు తలెత్తి చూడకుండానే అడిగేడు.

ఆమె మాట్లాడలేదు.

ఉదయం కాఫీ త్రాగేటప్పుడు జరిగిన సంభాషణ గుర్తుకు వొచ్చింది.

"రేపు మా వూరు వెళ్ళి వొస్తాను" అంది సుమన.

"క్రిందటి నెలలో వెళ్ళివొచ్చావు కదా!"

"రాత్రి మా అమ్మ కల్లో కొచ్చింది... మా అమ్మను చూడాలని వుంది"

"నువ్వు మీ వూరు వెళ్ళితే నువ్వు నా కల్లో కొస్తావ్... నేను మీ వూరు పరుగెత్తుకు రావాలి"

"ఇద్దరం చక్కగా కలిసి వెళ్దామండి" అంది కార్తీక్ చెంపలు గోముగా నిమురుతూ.

"నాకొచ్చే జీతం నీ ప్రయాణ ఖర్చులకే చాలడం లేదు. చీటికి మాటికి వూళ్ళు పట్టుకుని తిరుగుతుంటే నా ఉద్యోగం వూడిపోతుంది."

అతని మాటలకు ఆమె నొచ్చుకుంది.

మూతి బిగించుకుని వంటింట్లోకి దూరింది.

ఆమె మనస్సు గాయపర్చాలని అనలేదు అతడు. ఆమెను ఉడికించడానికి అన్నాడతను. ఆమెను వొక్కరోజు కూడ వొదిలి వుండలేని స్థితి అతనిది.

సాయంత్రం వరకు మాటా మంతీ లేకుండానే గడిపారిద్దరూ.


కార్తీక్ మెదడులో భరణి, పల్లవిల గూర్చిన ఆలోచనలే మెదలుతున్నాయి.

పల్లవి ఎందుకంత తొందర పడింది?, కొంతకాలం భరణికి దూరంగా వుంటే అతనిలో మార్పు వొచ్చేదేమో! ఆత్మహత్యకు పాల్పడే బదులు విడాకులు యిచ్చినట్లయితే సరిపోయేదిగదా!...

మళ్ళీ కట్నం యిచ్చే పని లేకుండా రెండో కూతురిని భరణికి కట్టబెట్టాలని అతని మామ ప్రయత్నిస్తున్నాడా?

మొదటి భార్య ఎందుకు చనిపోయిందో విచారించకుండానే తమ ఆడపిల్లల్ని భరణికి యిచ్చి పెళ్ళి చెయ్యాలని అతని బంధువులు ఆలోచిస్తున్నారా?

పల్లవి అడ్డు తొలిగి పోయిందని భరణి



## జూహీ కలలు



"ఖయామత్‌సే ఖయామత్ తక్" చిత్రం తర్వాత వచ్చిన మూడు చిత్రాలు జూహీ చావ్లాకు అంత మంచి పేరు తెచ్చి పెట్టలేక పోయాయి. ఇప్పుడు కీర్తి కుమార్ నిర్మించిన "రాధా కా సంగమ్" చిత్రం గురించి కలలు కంటోంది. ఈ చిత్రంలో రాధ పాత్రకు తన జీవితానికి దగ్గర సంబంధం వుందని ఈ పాత్ర పోషణకు ఒప్పుకుందట. ఈ చిత్రం విజయవంత మవుతే తనకిక ఎదురు లేదని కూడా భావిస్తోంది జూహీ. జూహీ తమ చిత్రానికి హీరోయిన్‌గా దొరకటం అదృష్టం అని అంటున్నాడు కీర్తి కుమార్. ఈ చిత్రంతో జూహీ పెద్ద నటి కాగలదని గోవింద నొక్కి వక్కాణిస్తున్నాడు. మరి జూహీ మీద ఆ మోజెంతో అంతుచిక్కటంలేదు.

లో లోపల సంతోషపడుతున్నాడా?

హాల్లో వో పక్కకు భరణిని తీసుకెళ్ళి తను చెప్పినట్టు రెండో చెల్లెలును పెళ్ళి చేసుకోక పోతే డౌరీ డెత్ కేసు పెట్టి, ఉద్యోగం వూడగొట్టి జైల్లో తోయిస్తానని' అతని బావమ్మరిది బెదిరిస్తున్నాడా?

ఎవరి ఆలోచనలు ఎలా వున్నా పల్లవి బ్రతుకు ఖాళీదయ్యింది. కార్తీకకు టీ తెచ్చి యిచ్చింది సుమన.

బెట్టు చేయకుండా తాగేశాడు.

మళ్ళీ వంట పనిలో మునిగి పోయింది సుమన.

రాత్రి భోజనాలయ్యాక పక్క మీదకు చేరారు.

ఆమె నడుం మీద చెయ్యి వేయబోయే డతను.

అతనికి దూరంగా జరిగింది వారపత్రిక తిరగేస్తూనే.

"మావూరు రేపు వెళతాను" అంది వున్నట్టుండి.

"ఇప్పుడొద్దు... నా మాట విను... వచ్చే నెలలో వెళ్ళువుగాని" అన్నాడు అనునయంగా.

విసురుగా పక్కమీదనుంచి లేచి చేతిలోని పత్రిక డ్రస్సింగ్ టేబిల్‌మీద గిరాటేసి బాత్‌రూమ్ కేసి నడిచింది.

మళ్ళీ ఆలోచనలలో మునిగి పోయేడు కార్తీక్.

ఆలోచనల నుండి తేరుకునే సరికి అరగంట పట్టింది.

ప్రక్కన సుమన లేకపోవడంతో వులిక్కి పడ్డాడు.

ఇంత సేపు బాత్‌రూమ్‌లో సుమన ఏం చేస్తున్నట్టు?

పల్లవిలా కొంపదీసి ఏ అఘాయిత్యానికైనా పాల్పడలేదుకదా?

అతని గుండెలు వేగంగా కొట్టుకున్నాయి.

వొంటినిండా చెమటలు పట్టాయి.

తడబడే అడుగులతో పెరట్లోవున్న బాత్‌రూమ్ కేసి నడిచేడు.

"సోనీ... సోనీ" కంగారుగా పిలుస్తూ బాత్‌రూమ్ తలుపు తట్టాడు.

మరో క్షణం దొర్లిపోకముందే బాత్ రూమ్ తలుపు తెరుచుకుంది.

"ఇంతసేపా... మీ రొస్తారని అరగంట నుంచీ ఎదురుచూస్తూ బాత్‌రూమ్‌లోనే కూర్చున్నాను... ఇక్కడ దోమలు కుట్టి చస్తుంటే మీరేమో రాకపోతిరి... మొండిగా ఇక్కడే కూర్చున్నాను" అంది నవ్వుతూ.

కార్తీక్ మనస్సు కుదుట బడింది.

ఆమెను గట్టిగా గుండెలకు అదుముకున్నాడు.

"సోనీ ఇలాంటి పిచ్చి పనులతో నన్ను పరీక్షించకు. ఆ వూహే భరించలేను. నువ్వు లేకుండా నేను వొక్క క్షణం బతకలేను."

"అయితే నన్ను రేపు వూరికి పంపుతున్నారుగా!" అంది గోముగా అతని జుట్టు నిమురుతూ.

"నిన్ను వొంటరిగా పంపడం లేదు నేనూ నీతోనే వొస్తున్నాను"

ఎగిరి గంతేసింది సుమన.

"అర్జెంటుగా నాకో తియ్యటి ముద్దు యిచ్చెయ్యండి" అంది సుమన చిలిపిగా.

"ఇక్కడకాదు లోపలికి వెళ్దాం పద" ఆమె నడుం చుట్టూ చేయి వేసి లోపలకు తీసుకెళ్ళాడు అపశ్రుతి లేకుండా జీవన రాగం పల్కించడానికి.